

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త

## 10 వరకు పోస్టల్ బ్యాలెట్ గడువు పొడిగింపు

### -జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

**సంగారెడ్డి మే8,ప్రభాతవార్త :** సంగారెడ్డి టౌన్, పార్లమెంట్ ఎన్నికల్లో విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వార ఈ నెల 10వ తారీఖు వరకు వినియోగించుకోవచ్చని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. బుధవారం ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు ప్రతి ఒక్కరు పోస్టల్ బ్యాలెట్ ద్వార తమ ఓటును సద్వినియోగం చేసుకునే విధంగా మరో రెండు రోజుల పాటు అవకాశాన్ని పొడిగించిందన్నారు. కొత్తగా పోస్టల్ బ్యాలెట్ ఓటు కొరకు నమోదు చేసుకునే అవకాశం లేదన్నారు. ఇంత వరకు నమోదు చేసుకుని ఓటును వినియోగించుకోని వారికే 10వ తారీఖు వరకు అవకాశం ఉందని, అందుకు అవకాశాన్ని ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉద్యోగలు తమ ఓటు హకక్కును వినియోగించుకునేందుకు ఫెసిలిటేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

## కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత పాలన రివర్స్ గేర్‌లో నడుస్తుంది

### -జిల్లాలు తొలిగించే కుట్ర జరుగుతుంది

### -ప్రాణం పోయిన సరే సిద్దిపేట జిల్లాను కాపాడుకుంటా

### -బిజెపి, కాంగ్రెస్ ఇద్దరూ దొంగలే : మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్



సమావేశ ంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచి ్చన తర్వాత పాలన రివర్స్ గేర్‌లో నడుస్తుందని..అద్భుతమై రియల్ రంగం ఒక్కసారి కుదేలయ్యాందన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని శివానుభవ మండపంలో బుధవారం వేర్వేరుగా ఏర్పాటు చేసిన రియల్ ఎస్టేల్ వ్యాపారుల, అర్ఎంపి, పిఎంపిల సమావేశాలలో అయన పాల్గొని మాట్లాడారు. బిజెపి, కాంగ్రెస్ రెండు పార్టీలు తెలంగాణకు గాడిద గుడ్డు ఇచ్చాయన్నారు. రిజర్వేషన్లు, మతం పేరిట బిజెపి, కా ంగ్రెస్ పార్టీలు దొంగ నాటకాలు అడుతున్నాయన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు రుణాలు మాఫీ చేసింది కానీ రైతులకు మాత్రం చేయడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత ్వం అరు గ్యారెంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. జిల్లాలు తొలిగించే కుట్ర జరుగుతుందని ప్రాణం పోయిన సరే సిద్దిపేట జిల్లాను కాపాడుకుంటానని తెలిపారు. సిద్దిపేటలో రూ.150 కోట్ల పనులు అపారని..వెటర్నరీ కళాశాలను కొండగల్‌కు తరలించకపోయారని తెలిపారు. సిద్దిపేట అభివృద్ధిని చూసి బిజెపి,కాంగ్రెస్ ఓర్వలేదన్నారు. బిజెపి, కాంగ్రెస్ ఇద్దరూ దొంగలేనని అరోపించారు.ప్రతిపక్షంలో ఉన్న అధికారంలో ఉన్న ప్రజల కోసమే పని చేస్తానని తెలిపారు.అయా సమావేశాలలో మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్‌హుస్సే న్, మాజీ సుడా చైర్మన్ రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తుంది

### -అటవీశాఖ మంత్రి కొండా సురేఖ

### -నర్సాపూర్‌లో రాహుల్‌గాంధీ బహిరంగ సభ స్థలాన్ని పరిశీలించిన మంత్రి కొండా సురేఖ



నర్సా పూర్‌లో రాహుల్‌గాంధీ భహిరంగ సభ స్థలాన్ని పరిశీలించిన అనంతరం విలేకరులతో మాట్లాడుతున్న మంత్రి కొండా సురేఖ

**నర్సా పూర్ మే, 8. ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్ని నెరవేరుస్తుందని ఇచ్చిన ఆరు గ్యాంటీలను వంద రోజుల్లో 5 గ్యారంటీలు ఇప్పటికే అమలు చేసిందని అటవీశాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. బుదవారం నర్సా పూర్ పట్టణ పరిధిలోని వెల్దుర్థి వెళ్ళె రోడ్డు మార్గంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ఆగ్ర నేత రాహుల్‌గా:ధీ బహిరంగ సభ స్థలాన్ని మంత్రి కొండ సురేఖ, కేరళ ఎంపి సురేశ్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, నర్సా పూర్ నియోజకవర్గ ఇంచార్జీ ఆవుల రాజిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే లు మదన్‌రెడ్డి, మైనంపల్లి హన్మంతరావు, రివందర్‌రెడ్డి లతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ మెదక్ పార్లమెంట్ స్థానం అత్యంత ప్రతిష్టాత్మకమైన ఎంపి స్థానమని ఇక్కడి నుంచి ఇందిరా గాంధీ ఎంపిగా గెలిచి దేశ ప్రధాన మంత్రి అయ్యారని గుర్తు చేశారు. అప్పుడే మెదక్ ను అన్నిరంగాల్లో అభివృద్ధి జరిగిందన్నారు.ఈ మేరకు ఇందిరాగాంధీ హాయాంలోనే మెదక్‌లో పరిశ్రమలు ఏర్పడి అభివృద్ధి చెందిందని అన్నారు.అప్పటినుండి ఏ ప్రభుత్వాలు అధికారం చేపట్టిన ఎటువంటి అభివృద్ధి జరుగలేదన్నారు.బిజెపి ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో మెదక్ కు చేసిందేమిలేదని అదేవిదంగా బిఆర్ఎస్ ప్రభుత్వం కూడ మెదక్ కు ఎటువంటి అభివృద్ధి చేయలేదని అన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో నేడు నర్సా పూర్‌లో జరిగే రాహుల్ గాంధీ భహిరంగ సభ ఏర్పాట్లను ఆమె పరిశీలించారు. ఈభహిరంగ సభలో స్టేజీ పై 200 వందల మంది కూర్చునే విదంగా మరియు సభాస్థలిలో 50 వేల మంది కూర్చునే విదంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ మేరకు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, ప్రజలు స్వచ్చందంగా వచ్చి ఈ సభను విజయవంతం చేయాలని ఆమె కొరారు.ఈ బహిరంగ సభ ద్వార కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ కు అత్ధనయధిక బలం చేరూరిందని దీంతో ఆయనను ప్రజలందరూ ఆశీర్వదించి బారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో కేరళ ఎంపి సురేశ్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, నర్సా పూర్ నియోజకవర్గ ఇంచార్జీ ఆవుల రాజిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే లు మదన్‌రెడ్డి, మైనంపల్లిహన్మంతరావు, రివందర్‌రెడ్డి లతో పాటు మండల కాంగ్రెస్ మండల అధ్యక్షులు మల్లేషం, మాజీ జడ్పిటీసి శ్రీనివాస్‌గుప్త, శేషసాయిరెడ్డి, హబీభ్‌ఖాన్,రిజ్వాన్ మణిదీప్, మాజీ ఎంపిపి శ్రీనివాస్‌గౌడ్, రశీద్, అల్తాఫ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులేవరు అధైర్యపడొద్దు...అండగా నేనుంటా

### -జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

**చేర్యాల,మే 8,ప్రభాతవార్త** చేర్యాల,మద్దూరు,దూళ్మిట్ట మండలాల్లో మంగళవారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి గ్రామాల్లోని ఐకేపి,పిఏసిఎస్ సెంటర్లలో ఉన్న వరి కుప్పలు పూర్తిగ తడిసి ముద్దయ్యాయి.బుధవారం ఆయా మండలాల్లో పర్యటించిన జనగామ ఎమ్మెల్యే పల్లారాజేశ్వర్‌రెడ్డి తడిసిన ధాన్యాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడారు.సంబంధిత అధికారులతో మాట్లాడి ధాన్యం వెంటనే కొనుగోలు చేసి తరలించే విధంగా చూస్తానన్నారు.గత వారం రోజులకుపైగా ధాన్యాన్ని అమ్మకానికి తెస్తే అధికారులు కొనుగోళ్ళు చేపట్టకుండా నిర్లక్ష్యం చేయడంతో అకాల వర్షానికి ధాన్యం తడిసి రైతులు నష్టపోయే పరిస్థితి వచ్చిందన్నారు.రైతులేవరు ఆధైర్యపడొద్దని తామందరికి తాను అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు.ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు చేర్యాల ఎంపిపి వుల్లంపల్లి కర్ణాకర్,వంగ చంద్రారెడ్డి,సుంకరి మల్లేశం,పూర్మవెంకట్‌రెడ్డి,ముస్త్యాల బాల్ నర్స య్య,గదరాజు చందు,అనంతుల మల్లేశం,చేర్యాల మున్సి పల్ కౌన్సి లర్ చంటి,అరిగే కనకయ్య,బూరగోని తిరుపతి,పచ్చిమడ్ల సాయి,కొలిపాక భాస్కర్, తాండ్ర సాగర్ తదితరులు ఉన్నారు.



అకునూరులో రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లా

## సీ-విజిల్ యాప్ ద్వారా ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై ఫిర్యాదు చేయాలి

### -జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్

**సంగారెడ్డి బ్యూరో, మే8 ప్రభాతవార్త:** సీ-విజిల్ యాప్ ద్వారా ప్రజలకు తమ దృష్టికి వచ్చిన ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై ఫిర్యాదు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓటర్లను మభ్యపెట్టేందుకు ఎరవైనా అక్రమంగా నగదు, మద్యం, ఇతర వస్తువులను పంపిణీ చేయడం, ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు పాల్పడే వాటిని లైవ్ ఫోటోలు, లైవ్ వీడియోలను సీ-విజిల్ యాప్ ద్వారా తీసి పంపాలని తెలిపారు. సీ-విజిల్ యాప్ ద్వారా అందిన ఫిర్యాదులపై వంద నిమిషాల్లో సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటారని, లైవ్ ఫోటోలు, వీడియోలు తీసేటప్పుడు, అప్‌లోడ్ చేసే సమయంలో జీపిఎస్ ఆన్‌లో ఉంచాలని, జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ ద్వారా లొకేషన్ నమోదు అవుతుందని, సభలు, సమావేశాల్లో విద్వేషపూరిత కామెంట్స్ చేసినా, పార్టీ అభ్యర్థులు పంచే డబ్బులు, మద్యం, బహుమతులు లాంటి వివరాలను, అనుమతి లేకుండా ర్యాలీలు నిర్వహించినా, ఇతర ఎన్నికల ఉల్లంఘనలపై లైవ్ ఫోటోలు, వీడియోలు సీ-విజిల్ యాప్ ద్వారా పంపాలని సూచించారు. ప్రజలు సీ-విజిల్ యాప్‌ను తమ ఫోన్‌లలో ప్లేస్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకొని తమ చుట్టుప్రక్కల జరుగుతున్న ఎన్నికల కోడ్ ఉల్లంఘనలను అప్‌లోడ్ చేసి తమ దృష్టికి తీసుకురావాలని, 24 గంటలు కలెక్టరేట్ కార్యాలయంలో సీ-విజిల్ యాప్ ఫిర్యాదులపై పర్యవేక్షణ చేయడం జరుగుతుందని, ఫిర్యాదు చేసిన వారి పేర్లను, సెల్ నెంబర్లను గోప్యంగా ఉంచనున్నట్లు తెలిపారు.



మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్ రాజ్

## అయిల్ ఫాం సాగుతో అభివృద్ధి తథ్యం

### -ఉద్యాన శాఖ అధికారి శైలజ



కాశీపూర్‌లో రైతులకు ఆయిల్ ఫాం సాగుపై సూచనలు చేస్తున్న ఉద్యాన శాఖ అధికారి శైలజ

**కంది, మే 8, ప్రభాతవార్త:** ఆయిల్ ఫాం సాగుతో రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చని ఉద్యానవన శాఖ అధికారి శైలజ అన్నారు. బుధవారం మండలంలోని కాశీపూర్‌లో రైతులతో ప్రత్యేకంగా సమావేశం అయి ఆయిల్ ఫాం సాగుపై అవగాహన కల్పించారు. ఆయిల్ ఫాం సాగు కొరకు రాయితీ సౌకర్యం ఉందన్నారు. ఒక్కో మొక్కకు 20 శాతం సబ్సిడీ, డ్రిప్ ఇరిగేషన్ పథకానికి ఓసి, బిసిలకు 90 శాతం, ఎస్‌సి, ఎస్‌టిలకు 100 శాతం సబ్సిడీ ఉందన్నారు. ఆయిల్ ఫాం సాగు చేసిన రైతులు మొక్క చుట్టూ జనుము 3 ఫీట్ల దూరంలో నాటి పూత దశలో భూమిలో దున్నటం ద్వార జీవ ఎరువుగా మొక్కకు అందుతుందని, ఫలితంగా పంట దిగుబడి అధికంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఏఈఓ లోహిత, రైతులు రాములు, జంగయ్య, సులేమాన్, చెన్నయ్య, విఠల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం రవాణా ఆలస్యం కావొద్దు

### -అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు



రైస్‌మిల్లులో ధాన్యాన్ని పరిశీలస్తున్న అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

**కొల్చారం, మే8 ప్రభాతవార్త:** ధాన్యం రవాణా ఆలస్యం కావొద్దని, లారీలలో ధాన్యం రవాణా చేస్తున్నపుడు ఆలస్యం అయితే సహించమని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అధికారులకు తేల్చి చెప్పారు. బుధవారం కొల్చారం మండలంలోని సత్యసాయి రైస్‌మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వెంకటేశ్వర్లు రైతుల దగ్గర నుంచి ధాన్యం కొనుగోలు చేసిన రవాణా చేసే సందర్భంలో లారీలు ఆలస్యమైతే కఠినంగా వ్యవహరిస్తామన్నారు. అదనపు కలెక్టర్ వెంట స్థానిక అధికారులు సిబ్బంది ఉన్నారు.

### సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి చంద్రఘోస్‌ను కలిసిన కలెక్టర్



సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి చంద్రఘోస్‌కు పూల మొక్కను అందజేస్తున్న జిల్లా కలెక్టర్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** కాళేశ్వరం ప్రాజెక్టు విచారణ కమిషన్ కమిషనర్, సుప్రీం కోర్దు మాజీ న్యాయమూర్తి పినాక చంద్రఘోస్‌ను సిద్దిపేట పట్టణ శివారులోని హరిత మినర్వా హోటల్‌లో జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కును అందజేశారు. రామగుండం నుంచి హైదారాబాద్‌కు రోడ్డు మార్గంలో వెళ్తున్న క్రమంలో సిద్దిపేట హరిత మినర్వా హోటల్‌లో తేనీటి విందు స్వీకరించారు. అనంతరం తిరిగి హైదారాబాద్ వెళ్లారు. అయనను కలిసిన వారిలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ మల్లారెడ్డి, నీటిపారుదలశాఖ ఈఎన్‌సి హరిరాం తదితరులు ఉన్నారు.

## గాలి దుమారం-వర్ష బీభత్సం

### -కూలిన ఇండ్లు, ఎగిరిపోయిన రేకులు

### -విరిగిన స్థంబాలు, ఆగిన కరెంటు



గాలి బీభత్సా నికి ఇంటి పైకప్పు ఎగిరిపోయిన ఇంటిని పరిశీలిస్తున్న ఆర్ఐ

**చౌటకూరు, మే 8, ప్రభాతవార్త:** ఆకాల వర్షాలతో వాతావరణం చల్లబడినా రైతులు, ప్రజలు మాత్రం పరేషాన్ అయ్యారు. మండలంలోని ఆయా గ్రామాల్లో మంగళవారం కురిసిన వర్షాలకు, ఈదురు గాలులకు రైతులు సాగు చేసిన పంట ధాన్యం తడిసిముద్దవగా, ఇండ్లపై రేకులు పతంగుల్లా ఎరిగిపోయాయి. పలు ఇండ్ల పైకుప్పులు నేలకూలాయి. ఈదురు గాలులకు విద్యుత్ స్థంభాలు నెలకొరగడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు తాగు నీటి కొరకు అవస్థలు పడకతప్పలేదు. అకాల వర్షాలకు మండల కేంద్రమైన చౌటకూరులో దాదపుగా 15 మందికి చెందిన ఇండ్లు చెల్లాచెదరయ్యాయి. ఇంటిపై రేకులు పతంగుల్లా ఎగిరిపోవడం, గోడలు కూలిపోవడంతో ప్రజలు పరేషాన్ అయ్యారు. వరి పంట ధాన్యం ఆరబెట్టుకోవడంతో వర్షానికి పంట తడిసిపోవడంతో రైతులు దిగాలు చెందుతున్నారు. తడిసిన ధన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి ఆదుకోవాలని రైతులు వినతి చేస్తున్నారు.

## పిడుగు పాటుతో మేకలు మృతి



మృతి చెందిన మేకలు

**నిజాంపేట (ఖేడ్), మే 8 ప్రభాతవార్త:** నిజాంపేట మండల పరిధిలోని నాగధర్ గ్రామానికి చెందిన వడ్డే మొగులయ్యకు సంబంధించిన పిడుగు పాటుకు మూడు మేకలు మృతి చెందాయి. మంగళవారం సాయంత్రం ఉరుములు మేరుపులతో కూడిన వర్షానికి నాగధర్ గ్రామ శివారులో పిడుపు పడటంతో మూడు మేకలు మృతి చెందాయి. మొగులయ్యకు ప్రభుత్వం తరపున ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## దుర్గంధంలో రోజులు వెళ్లదీస్తున్న హరీష్‌రావు కాలనీవాసులు

**బెజ్జంకి, మే 8, ప్రభాతవార్త :** కాస్తంత దురువాసన వస్తేనే ముక్కుకు ఖర్చీఫ్ అడ్డుపెట్టుకొని వాసన నుంచి తప్పించుకొని అటు వైపు వెళ్లకుండా ఉండే ప్రస్తుత రోజుల్లో నెలల తరబడి నుంచి సెప్టిక్ ట్యాంక్ నిండిపోయి దుర్గంధం వెదజల్లుతున్న అక్కడే పిల్లలు, వృద్దులతో జీవిస్తున్న డబుల్ బెడ్ రూం నివాసితుల బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయి. మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు స్వగ్రామమైనా మండల పరిధిలోని తోటపల్లి గ్రామంలో హరీష్‌రావు పేరుపై కాలనీ ఏర్పాటు చేసి 30 డబుల్‌బెడ్ రూం ఇళ్లను లబ్దిదారులకు అందజేశారు.అప్పటి నుంచి సుమారుగా అరు నెలల పాటు బాగానే ఉన్నా తదుపరి నుంచి తమకు సమస్యలు ప్రారంభమయ్యాయని డబుల్ బెడ్ రూముల్లో నివసిస్తున్న వారు అవేదన వ్యక్తం చేస్తున్నారు.

**నిండిన సెప్టిక్ ట్యాంక్-దుర్గంధంలో కాలనీ**

ఇళ్లను నిర్మించే సమయంలో నిర్మించిన రెండు సెప్టిక్ ట్యాంకులు కేవలం అరు నెలల్లోనే నిండిపోయి నీరు బయటకు పొంగి ఇళ్ల మధ్యలో దుర్గంధం వెదజల్లుతుందని కాలనీ వాసులు వాపోతున్నారు. సంవత్స రంలో రెండు సార్లు ప్రతి ఇంటికి కొంత నగదును వసూలు చేసి సెప్టిక్ ట్యాంకులను శుద్ది చేయించారు. ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా నీరు పైకి ఉబికి వచ్చి తీవ్ర దుర్గంధం వెలుబడుతుండడంతో ఇబ్బందులు పడుతున్నామని కాలనీ వాసులు తెలిపారు. కాలనీలో మరో రెండు సెప్టిక్ ట్యాంకులను ఏర్పాటు చేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు. అలాగే కాలనీలో తాగునీటి కటకట తీవ్రంగా ఉందని తాగు నీటి కటకట తీర్చాలని కాలనీ వాసులు కోరుతున్నారు.



సెప్టిక్ ట్యాంకు

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

### -జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



కలెక్టర్ రాహుల్ రాజ్‌కు ఓటరు సమాచార స్లిప్‌ను అందజేస్తున్న దృశ్యం

**మెదక్ మున్సి పాలిటీ, మే8 ప్రభాతవార్త:** ప్రతి ఓటరు తన ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో మెదక్ పట్టణం హవేళిఘనపూర్ మండల తహశీల్దార్ నారాయణ, బీఎల్‌వో స్వాతి, సూపర్‌వైజర్ సంతోష్‌లు కలెక్టర్ రాహుల్ రాజ్‌కు సమాచార స్లిప్‌ను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మెదక్ పట్టణం హవేళిఘనపూర్ మండలం ఔరం గాబాద్ పోలింగ్ కేంద్రం 211లో తన ఓటు హక్కును నమోదు చేసుకున్నట్లు ఓటర్ స్లిప్ తీసుకోవడం జరిగిందని, ఈ నెల 13వ తేదీన పోలింగ్ కేంద్రానికి వెళ్లి తన ఓటు హక్కును వినియోగించుకుంటానని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు ఓటర్లు అందరూ తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, కులం, మతం, జాతి, ప్రాంతం వంటి ప్రలోభాలకు గుర వ్వకుండా స్వచ్ఛందంగా ప్రతి ఓటరు ఈ నెల 13వ తేదీన పార్లమెంట్ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు చాలా ప్రాముఖ్య కలిగిందన్నారు. అర్హులైన యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఓటు ప్రాముఖ్యతను గుర్తించి అర్హులైన అందరూ ఎన్నికల్లో ఓటు వేసేలా చైతన్య పరిచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సి న అవసరం ఉందన్నారు. మే 13వ తేదీ ఎన్నికల సెలవు ఇంట్లో ఉం డేందుకు కాదని, బయటకు వచ్చి తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యాశాఖ కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలి : టిఎస్‌యూటిఎఫ్

**నారాయణఖేడ్‌టౌన్, మే 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఉపాధ్యాయుల పదోన్నతుల సంక్షోభానికి కారణమైన టెట్ వివాద పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన విద్యా శాఖ కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలని టిఎస్ యూటిఎఫ్ రాష్ట్ర కమిటి సభ్యులు కాశీనాథ్ జాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం నారాయణఖేడ్‌లో సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన డివిజన్ స్థాయి సమావేశంలో కాశీనాథ్ జాదవ్ పాల్గొని ప్రసంగించారు. గత సెప్టెంబరు నెలో అర్ధాంతరంగా నిలిచిపోయిన పదోన్నతుల కొనసాగింపునకు అడ్డుగా ఉన్న టెట్ విషయంలో ఎన్సీటీఈ వివరణ తీసుకోవాలని తమ సంఘం ఆధ్వర్యంలో పలు మార్లు విన్నవించామని, ఫిబ్రవరిలో క్లారిఫికేషన్ కోసం విద్యా శాఖ లేఖ రాసిందన్నారు. ప్రధానోపాధ్యాయులకు పని చేస్తున్న పాఠశాలల స్థాయిలో మార్పు లేనప్పుడు పదోన్నతులకు టెట్ అవసరం లేదని పేర్కొంటూ ఎప్రిల్ 8న ఎన్సీటీఈ వివరణ వచ్చినా దానికి వెల్లడించలేదని, ఫలితంగా ఉపాధ్యాయులందరికి మానసిక ఆందోళనలకు గురి చేయడంతో పాటు టెట్ ధరఖాస్తుల కొరకు రూపాయలు లక్షలు వృధా చేయించారని మండిపడ్డారు. కార్యక్రమంలో సంఘం నారాయణఖేడ్, కంగ్టి మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హరిసింగ్, రాజు, అంజయ్య, స్వామి, నాయకులు జైపాల్, ప్రభాకర్, మహేష్, రవి తదితరులు పాల్గొన్నారు



సమావేశంలో మాట్లాడుతున్న టిఎస్ యూటిఎఫ్ రాష్ట్ర కమిటి సభ్యులు



ఎన్నికల వెల్ఫేర్ అధికారులతో మాట్లాడుతున్న ఏఆర్‌ఓ, ఆర్‌డిఓ రాజు

పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ఇబ్బందులు కలగకుండా

## అన్ని ఏర్పాట్లు చేయాలి : ఆర్‌డివో రాజు

**జహీరాబాద్, మే 8, ప్రభాతవార్త:** ఈ నెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకుని పోలింగ్ కేంద్రాలకు వచ్చే ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు ఏర్పాట్లు చేయాలని అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, ఆర్‌డిఓ రాజు సూచించారు. బుధవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నియోజకవర్గంలోని 313 పోలింగ్ కేంద్రాల వెల్ఫేర్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాజు మాట్లాడుతూ ప్రతి పోలింగ్ కేంద్రానికి రూ. 4 వేల చొప్పున 313 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన డబ్బులను సంబంధిత అధికారులకు అందచేశామన్నారు. పోలింగ్ విధులకు హాజరయ్యే అధికారులకూ అసౌకర్యాలు కలగకుండా చూసుకోవాలని చెప్పారు. పోలింగ్ కేంద్రాల వద్ద నీడకు టెంటు, తాగు నీరు, వీల్‌చైర్‌లాంటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో ఆయా మండలాల తహసీల్దార్‌లు, ఎంపిడిఓలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## కురిసిన వర్షం.. ఆనందంలో ప్రజలు



న్యాల్‌కల్‌లో కురుస్తున్న చిరుజల్లుల దృశ్యం

**న్యాల్‌కల్, మే 8,ప్రభాతవార్త:** ఉదయం 10 గంటలకే ఇంటి బయటకు వెళ్లే పరిస్థితి లేకుండా ఎండలు మండిపోతుండగా బుధవారం సాయంత్రం కురిసిన చిరు జల్లులతో వాతావరణం చల్లబడింది. బుధవారం సాయంత్రం న్యాల్‌కల్‌తో పాటు ఆయా గ్రామాల్లో చిరుజల్లులు కురవడంతో ప్రజలు ఆనందం చెందారు. భారీ వర్షాలు కాకుండా చిరు జల్లుకు కురవడంతో సామన్య ప్రజలకు గాని, రైతులకు గాని ఎలాంటి నష్టాలు, ఇబ్బందులు లేకపోవడంతో మండల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## మండలంలో పోలీసుల కవాతు



శివంపేటలో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

**చౌటకూరు, మే 8, ప్రభాతవార్త:** రానున్న పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకుని బుధవారం మండల కేంద్రమైన చౌటకూరుతో పాటు శివంపేట, కొర్పోల్ గ్రామాల్లో పోలీసులు కవాతు నిర్వహించారు. కేంద్ర పారా మిలటరీ బలగాలతో స్థానిక పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఓటర్లు విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జోగిపేట సిఐ అనిల్‌కుమార్ గ్రామాల్లో ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో పుల్కల్ ఎస్ఐ శ్రీకాంత్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మండలంలో కేంద్ర బలగాలతో కవాతు



కేంద్ర బలగాలతో కవాతు నిర్వహిస్తున్న దృశ్యం

**బెజ్జంకి, మే 8, ప్రభాతవార్త :** పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో బుధవారం మండల కేంద్రంతో పాటు గుండారం గ్రామంలో ఎస్ఐ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర బలగాలు కవాతు నిర్వహించాయి. మండల కేంద్రంలో అంబేద్కర్ వి గ్రహం నుంచి ప్రధాన దారుల వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా జరగాలనే ఉద్దేశంతో ప్రజలకు ధైర్యం కల్పించేందుకే కేంద్ర భద్రతా బలగాలతో కవాతు నిర్వహించామని తెలిపారు. ప్రజల్లో అభద్రతా భావాన్ని తొలగించి మేమున్నామన్న భరోసా కల్పించేందుకు కవాతు దోహపడుతుందన్నారు. ప్రతిఒక్కరూ ఓటుహక్కును స్వచ్ఛందంగా వినియోగించుకోవాలన్నారు.

## ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమం



ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తున్న సాంస్కృతిక సారథి కళాకారులు

**కొల్చారం, మే 8 ప్రభాతవార్త:** మండల పరిధిలోని రంగంపేట గ్రామంలో జిల్లా కలెక్టర్, సమాచార పౌర సంబంధాల శాఖ ఆదేశాల మేరకు బుధవారం సాంస్కృతిక సారథి కళాకారులచే ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పాటల ద్వారా ఓటు హక్కు వినియోగంపై ప్రజలకు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా, బాధ్యతగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమలో కళాకారులు, టీం లీడర్ ఎలా సిద్దులు, ఎల్లయ్య, కృష్ణ, విజయలక్ష్మీ, మాధవి, శేఖర్, రామారావు, దేవదాస్, ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**కొండపాక, మే 8, ప్రభాతవార్త :**

కొండపాక మండల కేంద్రానికి చెందిన దుంపలపల్లి విజయ బుధవారం అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న అనంతుల ప్రశాంత్ మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ॥ 10 వేలు, డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి రూ॥ 10 వేలు, మంచాల శ్రీనివాస్ రూ॥ 10 వేలను అర్థిక సహాయం అందించారు.

# వైద్య ఆరోగ్య శిబిరం విజయవంతం

**రామాయంపేట, మే 8, ప్రభాతవార్త :**

ఆపద సమయంలో రక్త, అవయవదానాలు, అవసరమున్న వారికి ప్రాణదానములని, నేడు ప్రపంచవ్యాప్తంగా రెడ్‌క్రాస్ సంస్థ వీటిపై అవగాహన కల్పించి, విస్తృత సేవలు అందిస్తున్నాయని, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ మెదక్ శాఖ చైర్మెన్ లయన్ డాక్టర్ ఏలేటి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర శాఖ పిలుపుమేరకు అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంస్థ వ్యవస్థాపకుడు శ్రీజీన్ హెన్రీ డొనంట్ జన్మదినోత్సవం పురస్కరించుకొని అక్కన్నపేట, ఝాన్సీ లింగాపూర్ గ్రామ పంచాయతీలలో మెడిసిటీ హాస్పిటల్, మేడ్చల్ వారి ఆధ్వర్యంలో డాక్టర్ల బృందం, ఆరోగ్య శిబిరములను నిర్వహించి, ప్రజలకు వివిధ పరీక్షలు నిర్వహించడం జరిగింది. రెడ్‌క్రాస్, మెదక్ శాఖ నిర్వహించిన మెగా హెల్త్ క్యాంపులను పురస్కరించుకొని జీన్ హెన్రీ డూనంట్‌గారి సేవలను గుర్తు చేసుకొని, జన్మదినం సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. ఆరోగ్య శిబిరంలో అక్కన్నపేటలో 160 మంది రోగులను పరీక్షించి, ఝాన్సీ లింగాపూర్‌లో 124 మందిని పరీక్షించి, ఉచితముగా మందులను పంపిణీచేసిందని, వివిధ ఆపరేషన్స్‌కి ఎంపిక చేయబడిన వారికి మెడిసిటీ, మేడ్చల్ ఆసుపత్రికి 14న రవాణా చేసి వివిధ ఆపరేషన్లను నిర్వహిస్తామని బాధ్యులు సంజయ్, కుమారస్వామి తెలిపారు. అలాగే రెడ్‌క్రాస్ చైర్మెన్‌తో సహా మేనేజ్‌మెంట్ సభ్యులు వైద్య శిబిరాలను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ మేనేజ్‌మెంట్ సభ్యులు పి.లక్ష్మణ్‌యాదవ్, వి.దామోదార్‌రావు,దేమె యాదగిరి, డి.జి.శ్రీనివాసశర్మ, టి. సుభాష్ చంద్రబోస్, వంగరి కైలాసం, మద్దెల సత్యనారాయణ, మద్దెల రమేష్, డా.గోవింద్, హన్మకొండ శ్రీకాంత్‌శర్మ, బి. లక్ష్మీనర్సయ్య, దారం రమేష్, రాములుసార్, కరణం రవి గణేష్‌కుమార్, వి. సతీష్‌రావు, వేణు, గ్రామ పెద్దలు మానెగళ్ల రామకిష్టయ్య, జంగం సిద్ది రాములు, ప్రభాకర్, పోలీస్ దేవేందర్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొని వైద్య శిబిరాలను విజయవంతం చేశారు.



రెడ్‌క్రాస్ వ్యవస్థాపకుడు డోనంట్‌కు నివాళులు అర్పిస్తున్న దృశ్యం



జిల్లా ప్రధాన న్యాయమూర్తికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న సీపీ అనురాధ

## జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన సీపీ అనురాధ

**సిద్దిపేట రూరల్, మే 8, ప్రభాతవార్త :**

జిల్లా ప్రిన్సిపల్ అండ్ సెషన్స్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె.సాయి రమదేవిని సీపీ డా॥అనురాధ బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అలాగే అడిషనల్ డీసీపీ ఎస్.మల్లారెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం ఇరువురు పెండింగ్ లో ఉన్న గ్రేవ్ ట్రయల్ కేసులపై చర్చించారు.

## ఇండియా కూటమికే బిసి సంఘాల మద్దతు

బిసిదళ్ జాతీయ అధ్యక్షుడు కుమారస్వామి

**నాంపల్లి, మే 8 ప్రభాతవార్త :** కులగణన చేపట్టి దేశంలోని సంపద సమాజంలోని అన్నివర్గాలకు న్యాయబద్ధంగా అందించాలని, జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని, రిజర్వేషన్లపై ఉన్న 50శాతం పరిమితిని ఎత్తివేయాలని నిర్ణయించిన కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని ఇండియా కూటమికే జాతీయ స్థాయిలో బిసి సంఘాలు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు జాతీయ బిసిదళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి అన్ని బిసిసంఘాల నాయకులతో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం చేసినట్లు తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఎన్నికలకు ముందిచ్చిన హామీలన్నీ అమలుచేస్తూ వెళుతోందని, ఆలాగే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇండియా కూటమికి ఓటువేసి మరింత బలాన్ని చేకూరిస్తే దేశవ్యాప్తంగా అభివృద్ధి, న్యాయబద్ధమూనర ఫలాలు అందుకోవచ్చునని వివరించారు. ఎస్సీ, ఎస్టీ, బిసిల ఓట్లు కాంగ్రెస్ పార్టీకే దక్కుతాయని, రిజర్వేషన్ల వ్యతిరేక పార్టీలకు, బిసిలను విస్మరిస్తున్న పార్టీలకు వీరి ఓట్లను అడిగే హక్కేలేదని, ఓటు అనే ఆయుధంతో బుద్ధిచెప్పాలని కుమారస్వామి అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం బిజెపి ప్రభుత్వం పెట్టుబడిదారులకు, ప్రైవేట్ సంస్థలకు కొమ్ము కాస్తూ ప్రైవేటీకరణ పేరుతో అండగా ఉంటూ నిరుపేద, బడుగు బలహీన వర్గాలకు జీవనోపాధికి గొడ్డలిపెట్టుగా తయారైందని, ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరించడం వల్ల దేశానికి ఎక్కువ నష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యకపరిచారు. ఈ సమావేశంలో బిసి సంఘాల నాయకులు గాంధీనారాయణ, జ్వాల సత్యనారాయణ, మహేంద్రబాబు, వెంకటరమణ, రాజేష్‌యాదవ్, సాయి చరణ్ తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

తెలంగాణ సారస్వత పరిషత్తు సాయం కళాశాలలో

## వివిధ తెలుగు కోర్సుల్లో ప్రవేశాలు

**నాంపల్లి, మే 8 ప్రభాతవార్త :** బొగ్గులకుంట తిలక్‌రోడ్డులోని తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రాచ్య(సాయంత్ర) కళాశాలలో వివిధ తెలుగుకోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. 1965లో ప్రారంభమైన ఈ కళాశాలలో తెలుగుభాషా సాహిత్యాలలో పీడిసి (ప్రీ డిగ్రీ) కోర్సు, బిఎ లాంగ్వేజెస్, ఎంఎ లాంగ్వేజెస్ కోర్సులు బోధించబడుతున్నాయి. ఈ కోర్సులు చదివిన వారు తెలుగు పండితులుగా, కళాశాలలు, విశ్వవిద్యాలయాల అధ్యాపకులుగా, అధికారులుగా, పాత్రికేయులుగా స్థిరపడ్డారు. పదో తరగతి ఉత్తీర్ణులైన వారు రెండేళ్ల పీడిసి కోర్సులకు అర్హులు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన వారు బిఎ లాంగ్వేజెస్‌లో డిగ్రీ ఆన్‌లైన సిస్టం(దోస్త్) ద్వారా ప్రవేశం పొందవచ్చు. తెలుగు ద్వితీయభాషగా డిగ్రీ ఉత్తీర్ణులైన వారు ఎంఎ లాంగ్వేజెస్‌కు అర్హులు. ఆయా కోర్సుల పూర్తి వివరాలకు ప్రిన్సిపాల్ డా. సిల్మానాయక్‌ను సంప్రదించవచ్చునని ప్రాచ్య కళాశాల కరస్పాండెంట్, సారస్వత పరిషత్తు ప్రధాన కార్యదర్శి డా. జుర్రు చెన్నయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## ఎంపి సిఎం మోహన్‌యాదవ్ పర్యటనను అడ్డుకుంటాం

**సైఫాబాద్, మే 8 ప్రభాతవార్త:** యాదవ ఆత్మీయ సమ్మేళణానికి ముఖ్య అతిధిగా మధ్యప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్‌యాదవ్ హాజరు కావడాన్ని వ్యతిరేకిస్తున్నామని, అడ్డుకుంటామని టి-పిసిసి ఓబిసిసెల్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ గొంటి విక్రమ్‌యాదవ్ హెచ్చరించారు. బిజెపి యాదవులను ఓటు బ్యాంకుగా రాజకీయంగా ఉపయోగించున్నదని బుధవారం బషీర్‌బాగ్‌లో ఆయన మీడియా సమావేశంలో ఆరోపించారు. బిజెపి పదేళ్ల పాలనలో రాష్ట్రంలో యాదవులకు సముచిత స్థానం కల్పించలేదన్నారు. సికింద్రాబాద్ పార్లమెంట్ యాదవులకు కంచుకోటగా ఉందని గతంలో బండారు దత్తాత్రేయ, అంజన్‌కుమార్‌యాదవ్ గెలవడం జరిగిందన్నారు. ఈ సారి ఎన్నికల్లో బిజెపి యాదవులకు ఒక్క సీటు కేటాయించలేదని, ఒక్క నామినేటేడ్ పదవి ఇవ్వలేదని ఆయన విమర్శించారు. రాష్ట్రంలోని యాదవుల ఓట్లు దండుకోవడానికి వచ్చిన మోహన్‌యాదవ్ పర్యటను తాము అడ్డుకుంటామని హెచ్చరించారు.



మక్తల్ ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానిస్తున్న దృశ్యం

## పెద్దమ్మ దేవాలయంలో పూజలు చేసిన ఎమ్మెల్యే

**మిరుదొడ్డి, మే 8, ప్రభాతవార్త:** మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ధర్మారంలోని పెద్దమ్మ దేవాలయాన్ని బుధవారం సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మద్దెల రాజేశం ముదిరాజ్, సంఘం నాయకులు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు అయిల విద్యాసాగర్, బాగులు, మైసయ్య, కాంగ్రెస్ నాయకులు రాజు పాల్గొన్నారు.

భూదాన, సాయుధ పోరాట యోధుల

## విగ్రహాలను ఏర్పాటుచేయాలి

**సైఫాబాద్, మే 8 ప్రభాతవార్త:** భూదాన్, సాయుధ పోరాట యోధుల చరిత్రను భావి తరాలకు తెలియజేసేందుకు వారి స్మారకాన్ని, విగ్రహాలను ఏర్పాటు చేయాలని, ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ నగరంలో రెండు ఎకరాల భూమిని కేటాయించాలని పలువురు వక్తలు కోరారు. వారి చరిత్రను పాఠ్య పుస్తకాల్లో ముద్రించాలని, ప్రస్తుతం పాలకులు, రాజకీయ పార్టీల నాయకులు తమ స్వార్ధ ప్రయోజనాల కోసం తెలంగాణ సాయుధ పోరాట యోధులను, వారి చరిత్రను రాజకీయాల కోసం ఉపయోగించుకుంటున్నారని వక్తలు ఆరోపించారు. వారికి తగిన గుర్తింపు ఇవ్వడం లేదని వక్తలు ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీభూదాన్ రామచంద్రారెడ్డి మెమోరియల్ ట్రస్ట్, ఆలిండియా సర్వసేవా సంఘ్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ పరోపకారులు, వీరులు, వీరవనితల సంస్మరణ, వారి వారసుల సన్మాన సభ జరిగింది. ఈ సభలో ఆలిండియా సర్వసేవా సంఘ్ జాతీయ ట్రస్టీ, తెలంగాణ సర్వోదయ మండలి అధ్యక్షుడు తొలుపునూరి కృష్ణాగౌడ్ అధ్యక్షత వహించగా మగ్దూం మొహియుద్దీన్ కుమారుడు జాఫర్ మొహియుద్దీన్, చాకలి ఐలమ్మ మనుమడు చిట్యాల రామచంద్రం, ఆరుట్ల కమలాదేవి మనుమడు ఆరుట్ల శ్రీకాంత్‌రెడ్డి, భీంరెడ్డి నరసింహారెడ్డి కుమారుడు ప్రభాకర్‌రెడ్డి తదితరులను ఆల్ ఇండియా సర్వ సేవా సంఘ్ జాతీయ అధ్యక్షుడు భూదాన్ రామచంద్రారెడ్డి ఘనంగా సత్కరించారు.

ఈ సభలో వెదిరె అరవింద్‌రెడ్డి ప్రసంగిస్తూ భూదాన్ రామచంద్రారెడ్డి, , రావి నారాయణరెడ్డి, భీంరెడ్డి నరసింహారెడ్డి, ఆరుట్ల కమలాదేవి, మగ్దూం మొహియుద్దీన్, చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం, సురవరం ప్రతాప్‌రెడ్డి తదితర పోరాట యోధుల వారసులతో ఒక ఫోరంను ఏర్పాటు చేసి తెలంగాణ సాయుధ పోరాట యోధుల చరిత్రను భావి తరాలకు అందించేందుకు అవసరమైన చర్యలను రాష్ట్ర ప్రభుత్వానికి సూచిస్తామన్నారు.

## పి.వి. స్మారక అవార్డును దలైలామకు ప్రదానం

**సైఫాబాద్, మే 8 ప్రభాతవార్త:**

భారత రత్న, మాజీ ప్రధాని పి.వి.నరసింహారావు మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మక పి.వి.నరసింహారావు మెమోరియల్ అవార్డు'ను ప్రపంచ శాంతి దూత దలైలామాకు ప్రదానం చేయడం జరిగింది. న్యూఢిల్లీలోగల ధర్మశాలలోని నివాసంలో బుధవారం ఉదయం వైభవంగా జరిగిన ఈ కార్యక్రమంలో ఈ అవార్డును ఆయనకు ఆల్ ఇండియా యాంటి టెర్రరిస్ట్ ఫ్రంట్ ఛైర్మన్ మణిందర్‌జిత్ సింగ్ బిట్టా, పివి మనవడు పివి కశ్యప్, హైదరాబాద్‌కు చెందిన సివిల్ సర్వీసెస్ ర్యాంకర్, సిఎస్‌బి ఐఎఎస్ అకాడమీ డైరెక్టర్ బాలలత, మల్లవరపు, పి.వి.ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి ఎం.అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పివి స్మారక అవార్డును అందుకున్నందుకు దలైలామా హర్షం వ్యక్తం చేశారు. శాంతి ద్వారానే ప్రపంచం మనుగడ సాధ్యం కాలగలదని, పివి ప్రపంచ శాంతి కోసం చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. పి.వి. అడుగుజాడాల్లోనే ప్రజలు, నాయకులు నడవాల్సిన అవసరం ఉందని బిట్టా సూచించారు. పివి స్మారక అవార్డును గతంలో సబర్మతి ఆశ్రమంకు, రతన్‌టాటాకు ప్రదానం చేశామని, నేడు దలైలామాకు ప్రదానం చేయడం సంతోషంగా ఉందని కశ్యప్, అనిల్‌కుమార్ చెప్పారు.

# త్వరలో నిజాం షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తాం

ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం కమిటీ ఏర్పాటు

మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు

**నిజాంపేట, మే 8, ప్రభాతవార్త :**

త్వరలో నిజాం షుగర్ ఫ్యాక్టరీని తెరుస్తామని, ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం కమిటీ ఏర్పడిందని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు అన్నారు. నిజాంపేటలోని రేణుక గార్డెన్‌లో బుధవారం వివిధ గ్రామాల బిజెపి, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన సుమారు 600 మంది కార్యకర్తలు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మూడు నెలల్లోనే కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరిన కార్యకర్తలకు ఎల్లవేళలా అండా ఉంటామని, ప్రతి కార్యకర్తను కడుపులో పెట్టి చూసుకుంటామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటలలో కాదు చేతలలో పని చేసి చూపిస్తామన్నారు. 10 సంవత్సరాల టీఆర్ఎస్ పాలనలో మెదక్ అభివృద్ధికి నోచుకోలేదని, అందుకే బీఆర్ఎస్ దుకాణం బంద్ అయిందన్నారు. బిజెపి పార్టీ 400 సీట్లు పైగా గెలిస్తేనే అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రద్దుచేసే విధంగా నరేంద్ర మోడీ కుట్ర పన్నుతున్నారని ఆయన అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటేసి నీలం మధును భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దేశెట్టి సిద్దరాములు, సుప్రభాతరావు, మండల అధ్యక్షుడు మారుతి, పట్టణ అధ్యక్షుడు నసీరుద్దీన్, పంజా మహేందర్, వెల్దుర్తి వెంకటేశ్‌గౌడ్, అమరసేనారెడ్డి, చల్మెటి నరేందర్, ఆకుల బాలయ్య, మోహన్‌రెడ్డి, బాజ రమేష్, రవీందర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, తుమ్మల రమేష్, కొమ్మాల సత్యనారాయణ, లక్ష్మాగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే రోహిత్‌రావు

దొరికిన నగదును తిరిగి ఇచ్చి

## నిజాయితీని చాటుకున్న యువకుడు

**బెజ్జంకి, మే 8, ప్రభాతవార్త :** రోడ్డుపై పది రూపాయాలు కనిపిస్తే జేబులో వేసుకునే ఈ రోజుల్లో తనకు దొరికిన నగదును తిరిగి బాధితుడికి ఇచ్చి తన నిజాయితిని చాటుకున్నాడు. మండలానికి చెంది ఓ యువకుడు బెజ్జంకి మండలం దాచారం గ్రామానికి చెందిన రామచంద్రం తన అవసరం నిమిత్తం రూ.50 వేలు నగదును వెంట తెచ్చుకోగా స్థానికంగా ఉన్న ఓ కిరాణ దుకాణం వద్ద పడిపోయాయి. అది గమనించక రామచంద్రం అక్కడి నుంచి వెళ్లిపోయాడు. కాగా ఆ నగదు మండల కేంద్రానికి చెందిన బోనగిరి శేషుకి దొరకడంతో అ దుకాణ యజమానికి సమాచారం అందించి సదరు బాధితుడు రాచంద్రం రాగానే రూ.50 వేలు అతడికి అప్పగించాడు. రామచంద్రంతో పాటు స్థానికులు శేషు నిజాయితిని మెచ్చుకున్నారు.

## కార్యకర్తలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



కార్యకర్తలను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

**మనూర్, మే 8, ప్రభాతవార్త:** అనారోగ్యానికి గురైన బిఆర్ఎస్ నాయకులను బుధవారం నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి పరామర్శించారు.మండలంలోని రాయిపల్లి గ్రామానికి చెందిన కాజామియా, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు సోఫీలు అనారోగ్యానికి గురైనట్లు తెలుసుకుని వారి ఇళ్లకు చేరుకుని ఆరోగ్య పరిస్థితిని మాజీ ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి వెంట జడ్పీటిసి సభ్యులు నాగేందర్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు విఠల్‌రావుపాటిల్, మండల కో-ఆప్షన్ సభ్యులు సలీం తదితరులు ఉన్నారు.

## మిత్రుని కుటుంబానికి అండగా నిలిచిన స్నేహితులు

**బెజ్జంకి, మే 8, ప్రభాతవార్త :** మిత్రుని కుటుంబానికి అండగా నిలిచిన తోటి మిత్రులు మిత్రుడు మృతి చెందిన విషయం తెలుసుకొని మిత్రుడి కుటుంబానికి అండగా నిలిచిన తమ స్నేహబంధాన్ని చాటుకున్నారు. తోటి మిత్రులు మండల పరిధిలోని గాగిల్లాపూర్ గ్రామానికి చెందిన అంకెం సతీష్‌కుమార్ ఇటీవల మృతి చెందగా తనతో పదో తరగతి చదువుకున్న 1998-99 బ్యాచ్‌కు చెందిన తోటి మిత్రులు మృతుడు సతీష్‌కుమార్ కుటుంబానికి రూ.20 వేల అర్థిక సహాయం అందించి అండగా నిలిచారు.

## ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన సదస్సు




రైతులకు సీడ్స్ అందిస్తున్న దృశ్యం

**చిన్నకోడూరు, మే 8, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని అనంతసాగర్ లో బుధవారం టిడిఎఫ్-జైకిసాన్ (తెలంగాణ డెవలప్‌మెంటు ఫోరం) తోట ఫౌండేషన్ అధ్వర్యంలో రైతులకు ప్రకృతి వ్యవసాయంపైన అవగాహన సదస్సు నిర్వహించారు. సంస్థ ప్రతినిధులు, నేచర్ ఫార్మింగ్ అవార్డు గ్రహిత సిద్దిరాములు ప్రకృతి వ్యవసాయం పట్ల రైతులకు అవగాహన కల్పిం చారు. 25 మంది రైతులకు నవ ధాన్యాలతో కూడిన గ్రీన్ మెన్యూసూర్ సీడ్స్ అందించారు. కార్యక్రమంలో టిడిఎఫ్ ఇండియా అధ్యక్షులు మట్ట రాజేశ్వర్‌రెడ్డి, టిడిఎఫ్ జైకిసాన్ అధ్యక్షులు పాటి నరేందర్‌రెడ్డి, కార్యదర్శి వినీల్, తోట ఫౌండేషన్ ప్రతినిధులు తిరుపతి, తాజా మాజీ సర్పంచ్ చామకూర విజయలింగం, ఎంపిటిసి సరితపర్శరాములు, ఎఈవో సుస్మిత, రైతులు లక్ష్మయ్య, చందు, వెంకటేష్, కిషన్, చంద్రం, రాజయ్య, శివయ్య, రాజు పాల్గొన్నారు.

## లేగదూడపై గుర్తుతెలియని జంతువు దాడి

భయాందోళనలో రైతులు

**చేర్యాల (దూల్మిట్ట),మే 8,ప్రభాతవార్త :**

లేగదూడపై గుర్తుతెలియని జంతువు దాడిచేయడంతో తీవ్రగాయాలైన సంఘటన కూటిగల్ గ్రామంలో చోటుచేసుకుంది.దూల్మిట్ట మండలం కూటిగల్ గ్రామానికి చెందిన రైతు జ్ఞానమైన శ్రీను తన వ్యవసాయ బావి వద్ద ఎప్పటిలాగే లేగదూడను కట్టెసి రాత్రి వేళ ఇంటికి వెళ్ళాడు.బుధవారం ఉదయం బావి వద్దకు వెళ్లి చూడగా గుర్తుతెలియని జంతువు దాడి చేసి లేగదూడను గాయపర్చడంతో ప్రాణాలతో కొట్టుమిట్టాడుతుందని రైతు తెలిపాడు.లేగ దూడపై దాడి చేసిన జంతువు చిరుతపులా లేక హైనానా అని గ్రామస్థులు అనుమానం వ్యక్తం చేస్తూ భయాందోళనకు గురవుతున్నారు.గత మార్చి 21న మద్దూరు మండలం లద్నూరు గ్రామంలో కూడా 12 గొర్రెలను హైనానే దాడిచేసి చంపేసినట్లు అక్కడి రైతులు తెలిపిన విషయం విదితమే.ఇప్పటికైన సంబందిత అధికారులు స్పందించి పశువులపై దాడికి పాల్పడుతున్న జంతువులను పట్టుకోవాలని రైతులు కోరుతున్నారు.

## చాక్లెట్ పరిశ్రమలో కార్మికుడి మృతి

మృతదేహంతో గ్రామస్థులు, కుటుంబీకుల ఆందోళన

**హత్నూర, మే 8 ప్రభాతవార్త:**

హత్నూర మండలం మంగాపూర్ గ్రామ పరిధి లోని లోటస్ చాక్లెట్ పరిశ్రమలో పనిచేసే కార్మి కుడు బుధవారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడని ఎస్ఐ సుభాష్ తెలిపారు. మంగాపూర్ గ్రామానికి చెందిన ఎన్. సత్యనారాయణ(45) రోజు వారిగా పనులకు హాజరయ్యాడని విధులో ఉండగా అస్వస్థతకు గురికావడంతో చికిత్స నిమిత్తం తరలించగా మృతి చెందాడని అన్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు. ఇదిలా ఉండగా కార్మికుడు సత్యనారాయణ మృతికి పరిశ్రమ యాజమాన్యమే నిర్లక్ష్య కారణమని మంగాపూర్ గ్రామానికి చెందిన మృతుడి కుటుంబీకులు గ్రామస్థులు, తోటి కార్మికులు పరిశ్రమ గేటు ఎదుట మృతదేహంతో ఆందోళన చేపట్టారు. నర్సాపూర్, సంగారెడ్డి ప్రధానరహదారిపై బైటాయించి ఆందోళన చేపట్టారు. మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ సుభాస్ సిబ్బందితో పరిశ్రమకు చేరుకుని ఆందోళనకారులకు నచ్చజెప్పారు. గ్రామ పెద్దలతో కంపెని ప్రతినిధులు మృతిని కుటుంబానికి న్యాయం జరిగేలా చర్చలు జరిపారు.



పరిశ్రమ ఓడెట మృతదేహంతో ఆందోళన చేస్తున్న గ్రామస్థులు కుటుంబీకులు